# ప్రాచీన కవులు



మువ్వల సుబ్బరామయ్య

# ప్రాచీన కవులు

ముప్పల సుబ్బరామయ్య

జయంతి పబ్లికేషన్స్
కారల్‌మార్క్స్ రోడ్డు, విజయవాడ - 520 002.

# PRAACHEENA KAVULU

By :

**MUVVALA SUBBA RAMAIAH**

**JAYANTHI PUBLICATIONS**

KARL MARX ROAD,

VIJAYAWADA - 520 002.

Ph : **2577828**

MOBILE : **8978261496**

Edition : **2013**

PRICE : A **80-00**

DTP :

**SRI SRINIVASA GRAPHICS**

VIJAYAWADA - 521 108.

Ph : 9440397989

Printers :

**NAGENDRA ENTERPRISES**

VIJAYAWADA - 3.

# ఇదీ వరుస ......


1. వ్యాసుడు ...................................... 9
2. వాల్మీకి ...................................... 13
3. అశ్వఘోషుడు .......................... 18
4. కాళిదాసు .............................. 21
5. భాసుడు .................................. 26
6. శూద్రకుడు.............................. 28
7. విశాఖదత్తుడు ........................ 31
8. భవభూతి .............................. 33
9. బాణుడు .................................. 35
10. హర్షదేవుడు ............................ 37
11. భారవి .................................... 40
12. శ్రీహర్షుడు .............................. 43
13. నన్నయభట్టు .......................... 44
14. నన్నెచోడుడు .......................... 46
15. పాల్కురికి సోమనాథుడు ........ 48
16. తిక్కన .................................... 51
17. ఎర్రాపెగడ .............................. 53
18. శ్రీనాథుడు .............................. 55
19. పోతన .................................... 58
20. అల్లసాని పెద్దన ........................ 62
21. కృష్ణదేవరాయలు ...................... 65
22. నంది తిమ్మన .......................... 69
23. ధూర్జటి .................................. 70
24. తెనాలి రామకృష్ణుడు ................ 72
25. రామరాజభూషణుడు .............. 76
26. పింగళి సూరన ........................ 78
27. రఘునాథ నాయకుడు ............ 81
28. చేమకూర వేంకట కవి ............ 83
29. వేమన .................................... 85
30. తాళ్లపాక తిమ్మక్క .................. 93
31. ఆతుకూరి మొల్ల .................... 94
32. వేములవాడ భీమ కవి ............ 96
33. మడికి సింగన ........................ 97
34. సంకుసాల నృసింహ కవి ........ 99
35. నంది మల్లయ్య ...................... 100
36. ఘంట సింగయ్య .................. 100
37. పిల్లలమర్రి పినవీరభద్రుడు ..... 101
38. విజయరాఘవ నాయకుడు .... 102
39. శహాజీ మహారాజు .............. 103
40. కూచిమంచి తిమ్మ కవి ......... 104
41. కూచిమంచి జగ్గ కవి ............ 105
42. అడిదము సూర కవి ............ 107
43. ముద్దుపళని .......................... 108
44. శిష్టు కృష్ణమూర్తి శాస్త్రి .......... 110
45. మండపాక పార్వతీశ్వర కవి ..... 111
46. తరికొండ వెంగమాంబ ......... 112
47. మల్లికార్జున పండితుడు ........ 113
48. మాలఘటిక కేతన .............. 114
49. శాకవల్లి మల్లికార్జునభట్టు ..... 114
50. మారనకవి .......................... 115
51. జక్కనకవి .......................... 116
52. గౌరనమంత్రి ........................ 117
53. తాళ్లపాక అన్నమాచార్యులు .... 117
54. భైరవకవి ............................ 118

55. నిశ్శంక కొమ్మన .................... 119
56. దగ్గుబల్లి దుగ్గన ..................... 120
57. అయ్యలరాజు రామభద్ర కవి .... 121
58. మాదయ్యగారి మల్లన .......... 122
59. తాళ్లపాక తిరువెంగళనాథుడు 123
60. భద్రకవి లింగ కవి.................. 124
61. పెదపాటి జగన్నాథ కవి ......... 124
62. చెదలువాడ మల్లన ............... 125
63. వేంకటగిరి.......................... 126
64. హరిభట్టు............................ 127
65. ఎలకూచి బాలసరస్వతి ........ 127
66. కందుకూరు రుద్ర కవి ........... 128
67. కాకునూరి అప్ప కవి ............ 129
68. లింగనముఖ శ్రీకామేశ్వర కవి. 130
69. గణపవరపు వేంకట కవి ........ 131
70. ముష్టిపల్లి సోమభూపాలుడు .. 131
71. ఏనుగు లక్ష్మణకవి ................ 132
72. నెల్లూరి వీరరాఘవకవి ......... 133
73. మరిగంటి సింగరాచార్యులు ... 134
74. కాణాదము పెద్దనసోమయాజి 135
75. పిండిప్రోలు లక్ష్మణ కవి ........ 135
76. గోగులపాటి కూర్మనాథ కవి..... 136
77. ఆలూరి కుప్పనకవి ............... 137
78. అక్కెనపల్లి నృసింహకవి ........ 137
79. కోరాడ రామచంద్రశాస్త్రి ....... 138
80. అల్లమరాజు సుబ్రహ్మణ్య కవి .... 139
81. దోనయామాత్యుడు ............. 139
82. పిడుపర్తి సోమనాథుడు ........ 140
83. పిడుపర్తి బసవన................... 141
84. నాదెండ్ల గోపమంత్రి............. 141
85. చింతలపూడి ఎల్లనార్యుడు ..... 142
86. దోనూరి కోనేటి కవి ............ 142
87. అద్దంకి గంగాధర కవి ........... 143
88. పొన్నికంటి తెలగనార్యుడు ...... 143
89. శంకరకవి .......................... 144
90. తెనాలి అన్నయ .................. 144
91. కామినేని మల్లారెడ్డి ............. 145
92. మట్ల అనంతభూపాలుడు .... 145
93. సారంగు తమ్మయ్య .............. 146
94. వెలగపూడి కృష్ణ కవి ............ 147
95. కుందుర్తి వేంకటాచల కవి ...... 147
96. సముఖము వేంకట
కృష్ణప్పనాయుడు ............ 148
97. వక్కలంక వీరభద్రకవి ........... 149
98. కస్తూరి రంగ కవి ................ 149
99. పసుపులేటి రంగాజమ్మ........ 150
100. రావిపాటి త్రిపురాంతకుడు........... 150
101. రేకపల్లి సోమనాథకవి ......... 151
102. వెన్నెలకంటి సూరనార్యుడు.......... 152
103. బహుజనపల్లి
సీతారామాచార్యులు...... 152
104. ఏర్చూరి సింగన .................... 153
105. బొప్పరాజు గంగన కవి ......... 153
106. వెలిగండల నారయ ............ 154
107. నుదురుపాటి సాంబశివ కవి ........ 154
108. చిత్రకవి సింగరయ్య............. 155
109. శిష్టు సర్వశాస్త్రి..................... 155
110. కాసె సర్వప్ప ....................... 156

111. వేదము వేంకటరమణ శాస్త్రి ..... 156
112. గూలికల్లు వేంకటరమణ కవి .... 157
113. ముడియము
వేంకటరమణ కవి ........... 157
114. సదానందయోగి ................. 158
115. అమలాపురపు సన్యాసికవి............ 158
116. సర్వదేవుడు .......................... 159
117. పరవస్తు వేంకటరంగాచార్యులు ... 159
118. పూసపాటి వేంకటపతి
మహీపాలుడు ................ 160
119. పైడిమర్రి వేంకటపతి ............ 160
120. పైడిపాటి వేంకట నృసింహ కవి ..... 161
121. బైచరాజు వేంకటనాధ కవి ... 162
122. గురుజాడ శ్రీరామమూర్తి ..... 162
123. నివృత్తి శేషాచల కవి ............ 163
124. నెల్లూరి శివరామ కవి .......... 163
125. నాగలూటి శేషనాథార్యుడు ........... 164
126. పక్కి వేంకట నరసయ్య ........ 164
127. తడికమళ్ళ వేంకట కృష్ణారావు....... 165
128. కొటికలపూడి వేంకటకృష్ణ కవి ...... 165
129. మచ్చ వేంకట కవి ................ 166
130. శివదేవ పండితుడు ............. 166
131. వేల్పూరి వేంకటేశ్వర కవి ..... 167
132. రేవణూరి వేంకటార్యుడు ...... 167
133. మాడభూషి వేంకటాచార్యులు...... 168
134. తిరుమల బుక్కపట్నం
వేంకటాచార్యులు .......... 169
135. మెరతూ్తరు వేంకటరామశాస్త్రి....... 169
136. జక్కరాజు వేంకట కవి .......... 170
137. అధర్వణాచార్యుడు ............... 170
138. ఎర్రన కవి ............................ 171
139. ఎడపాటి ఎర్రయ కవి ........... 172
140. కొలని గణపతిదేవుడు ........... 173
141. గిరిరాజ కవి ......................... 173
142. పడకండ్ల గురురాజ కవి ........ 174
143. పుష్పగిరి తిమ్మన .................... 175
144. పచ్చకప్పరపు తిరువెంగళ కవి . 175
145. చరిగొండ ధర్మన కవి ............ 176
146. కళువె నంజరాజు ................. 177
147. చిత్రకవి అనంత కవి ............ 177
148. తుపాకుల అనంతభూపాలుడు .... 178
149. మడికి అనంతయ్య .............. 178
150. రేవూరి అనంతయ్య ............. 179
151. అనంతామాత్యుడు .............. 180
152. కనుపర్తి అబ్బయామాత్యుడు ......... 181
153. పూదూరి సీతారామశాస్త్రి..... 181
154. చిమ్మపూడి అమరేశ్వరకవి .... 182
155. గోపీనాధము వేంకట కవి..... 182
156. అయ్యలరాజు అయ్యల ......... 183
157. అయ్యలరాజు భాస్కరుడు ..... 183
158. నుదురుపాటి వెంకనార్యుడు......... 184
159. అహోబలపతి ...................... 184
160. మల్లవరపు వాలేశ్వరుడు ...... 185
161. మంగళగిరి ఆనందకవి ........ 186
162. వినుకొండ వల్లభరాయుడు .. 186
163. పింగళి ఎల్లనార్యుడు............ 187
164. పరశురామపంతుల
లింగమూర్తి .................... 188

165. రావూరి ఎల్లయ కవి ............ 188
166. పోశెట్టి లింగకవి .................. 189
167. కంఠీరవరాజు ...................... 189
168. పైడిపాటి లక్ష్మణకవి ............. 190
169. కవి రాక్షసుడు ...................... 191
170. ఏనుగు లక్ష్మణకవి ................ 192
171. కవిభల్లటుడు ........................ 192
172. మల్లియరేచన ....................... 193
173. గోన కాచవిభుడు ................. 194
174. గోన విఠలరాజు ..................... 194
175. పరశురామపంతుల రామమూర్తి ................... 194
176. మండపాక కామకవి ............ 195
177. నడకుదుటి రామన .............. 195
178. కుమార ధూర్జటి .................. 196
179. అల్లమరాజు రామకృష్ణకవి .... 196
180. కాకరపర్తి కృష్ణకవి ................ 197
181. లింగమకుంట రామకవి ....... 197
182. వేగినాటి కొండనార్యుడు ..... 198
183. తురగా రాజకవి ................... 199
184. అయ్యంకి బాలసరస్వతి ....... 199
185. సవరము చిననారాయణ నాయకుడు ... 199
186. రాచమల్ల కవులు ................. 200
187. పరవస్తు చిన్నయసూరి ........ 200
188. కరాలపాటి రంగయ్య .......... 201
189. చౌడప్పకవి .......................... 202
190. రామరాజు రంగపరాజు ........ 202
191. పెడపాటి జగన్నాథకవి .......... 203
192. యాదవామాత్యుడు ............. 204
193. త్రిపురాన తమ్మయ దొర ....... 204
194. కొత్తలంక మృత్యుంజయకవి ....... 205
195. వెల్లంకి తాతంభట్టు .............. 206
196. కాకమాని మూర్తికవి ........... 206
197. రాయకవి తిప్పయ్య ............. 207
198. పావులూరి మల్లన .............. 207
199. పశుపతి నాగనాథ కవి ........ 208
200. భాస్కరాచార్యులు ................ 209
201. కంకంటి పాపరాజు .............. 209
202. కలిదిండి భావనారాయణ .... 210
203. తాళ్లపాక పెదతిరుమలాచార్యులు.......... 210
204. విన్నకోట పెద్దనకవి ....................... 211
205. బద్దెన కవి ............................ 212
అనుబంధం - 1 .................. 213
అనుబంధం - 2 .................. 215

# వ్యాసుడు

పరాశరమహాముని తీర్థయాత్రలు చేస్తూ ఒక రోజున యమునాతీరం చేరుకున్నాడు. పరాశరుడు శక్తిముని కుమారుడు, వశిష్ఠ మహర్షి మనుమడు. పరాశరుడు నిర్విఘ్నంగా, నిరవధికంగా ఘోర తపస్సు ఆచరించిన బ్రహ్మర్షి. మదమాత్సర్యాలను దూరదూరంగా తొలగించి వేసుకున్న మహితాత్ముడు.

ఏకవస్త్రం ధరించి అనతిదూరంలోనే నావ నడిపిస్తూ క్రమక్రమంగా తన సమీపానికి వస్తూన్న సత్యవతిని చూచాడు పరాశరుడు. ఆవలిగట్టుకు వెళ్ళే ప్రయాణీకులకోసం ఎదురు చూస్తున్న ఆ అమ్మాయిని చూచి మదన పరవశుడై పోయాడు. వెంటనే ఆయన రేవుకు వెళ్ళి నావ ఎక్కాడు. నావ బయలుదేరింది. నావ నడుపుతున్న మత్స్యగంధి సౌందర్యానికి సంచలితుడైపోయాడు. ఆ చపలాక్షి చూపులూ, చిక్కని చనుగవా, సన్నని నడుమూ, తీగ వంటి తనువు ఆ మునిని ఆకర్షించాయి. అభిలాషతో కూడిన చూపులతో ఆమెను అదేపనిగా చూడసాగాడు. మత్స్యగంధికి ఎక్కడలేని సిగ్గు ఆవరించింది. ఆమె దాశవంశంలో జన్మించిన కన్యకాదని, వసురాజు కూతురు అని తన దివ్యదృష్టితో గ్రహించాడు పరాశరుడు.

పరాశరముని మోహవశుడై, తన మనసులోని కోరికను ఆ కన్యకు తెలియజేశాడు. ముని మాటకు ఒప్పుకోకపోతే, ఆయన ఎక్కడ శపిస్తాడో అని భయపడిన మత్స్యగంధి “స్వామీ! నేను కన్యకను. ఆపైన మీనగంధిని. కన్యాత్వానికి భంగం కలిగిన పక్షంలో, ఇక నే నే ముఖం పెట్టుకుని మా ఇంట అడుగుపెట్టగలను ? తామీ విషయాలన్నీ పర్యాలోచించి, యధోచితంగా నిర్ణయించవలసినదిగా ప్రార్థిస్తున్నాను” అంది.

ఆమె మాటలకు మునీశ్వరుడు సంతోషించి “అమ్మాయీ, నీవు నాకు చాలా ప్రీతికరమైన పలుకులు పలికావు. నీ కన్యాత్వం దూషితం కాదు. నీవేమీ భయం చెందవద్దు. నీవు వసుభూపతికి జన్మించిన సుక్షత్రియ కన్యవుగాని, జాలరిదానవు కావు. నీ శరీరము ఈ క్షణం నుంచీ ఒక యోజనం మేరవరకు పరిమళము విరజిమ్ముతూ సర్వప్రాణులకు పరమ ఆహ్లాదం కలిగించుతుంది. నీకావిధమైన వరం ప్రసాదిస్తున్నాను” అన్నాడు.

ఆ విధంగా మత్స్యగంధికి గంధవతి అనీ, యోజనగంధి అని పేరు వచ్చింది. ముని వర ప్రభావం వల్ల దివ్యాభరణ భూషితయై, ఆ అమ్మాయి నావను యమునానదీ

మధ్యములో ఉన్న ఒక ద్వీపానికి చేర్చింది. "స్వామి! ఈ పట్టపగటి వేళ, ఈ బట్ట బయలులో, రహస్యాచ్ఛాదనం లేని స్థితిలో మీ కోర్కెను ఎట్లా తీర్చడం" అని ఆమె సంశయం వెలిబుచ్చింది. అప్పుడా ముని తన తపశ్శక్తితో కృత్రిమాంధకారాన్ని సృష్టించాడు. యావత్తు ప్రపంచం చీకటితో అలముకుంది. అప్పుడు బ్రహ్మతో సమానుడైన ఆ పరాశరముని సమాగమం వల్ల, పరమ గుణైక నిధాన అయిన సత్యవతికి సద్యోగర్భము కలిగి ఓ పిల్లవానిని కన్నది. జన్మిస్తూనే పెరిగి పెద్దవాడై, స్వతస్సిద్ధంగానే మహాజ్ఞాని అయినా డా బ్రాహ్మణ్యుడు. నీలజలధారాశ్యామ శరీరుడైన ఆతనికి కృష్ణ నామధేయం సహజంగానే ఏర్పడింది. యమునానదీ ద్వీపంలో జన్మించడంచేత ద్వైపాయనుడని ప్రసిద్ధి కలిగింది. ఆ ప్రకారం ఆ మహనీయుడు కృష్ణ ద్వైపాయనుడైనాడు.

పరాశరుడు సత్యవతికి కోరిన వరాలను ఇచ్చి, తన త్రోవన తాను వెళ్ళిపోయాడు. కృష్ణ ద్వైపాయనుడు సకల మునీశ్వర వర్గానికి ఆద్యుడు. సర్వవేదాలు ఏకైక స్వరూపం ధరించిన విజ్ఞానమూర్తి. కృష్ణ ద్వైపాయనుడు కృష్ణాజినము, కపిలజటలు, దండ కమండలువులు ధరించి, జాజ్జ్వల్యమాన రూపముతో జనని సత్యవతికి సాష్టాంగ నమస్కారము చేసి, అత్యంత వినయముతో అంజలి ఘటించి "తల్లీ, సంస్మరించి సన్నిధికి రావలసిందని ఆజ్ఞాపించిన క్షణంలోనే నీ సమక్షములో ప్రత్యక్షం కాగలను" అని విన్నవించాడు. ఆమె అనుమతిపొంది, సమస్త లోకాలకు సదా శుభపరంపరలు కలగాలనే సత్సంకల్పంతో, సాంద్రారణ్యములో ఒక ఏకాంత ప్రదేశములో దివ్య తపోదీక్ష వహించాడా సాత్యవతేయుడు.

యుగయుగానికీ ధర్మదేవత ఒక్కొక్క పాదమే లుప్తమైపోతున్నదనీ, క్రమక్రమముగా మానవాళికాయుర్ధాయము, శక్తిసామర్థ్యాలు సన్నగిల్లిపోతున్నాయనీ గ్రహించి, వారిని అనుగ్రహించకోరి, వేదరాశి యావత్తునూ ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అధర్వవేదము అని నాలుగు విధాలుగా విభాగం చేశాడు కృష్ణద్వైపాయనుడు. వేదాలను వేరుచేసి వాటికి క్రమంగా సూత్ర భాష్యాలు రచించినందువలనే కృష్ణ ద్వైపాయన మహర్షికి వేదవ్యాసుడనే పేరు ప్రసిద్ధమైంది. విభజించిన వేదాలను తన శిష్యులైన పైలుడు, వైశంపాయనుడు, సుమంతుడు, జైమినులకు ప్రదానం చేశాడు వేదవ్యాసుడు.

తన తపోమాహాత్మ్యము వలన సాక్షాత్తు ఆ బ్రహ్మదేవుని అనుజ్ఞపొంది వేదవ్యాస మహర్షి అష్టాదశ పురాణాలను రచించాడు. ధర్మార్థ కామమోక్షాలకు సంబంధించిన

కథలు, ఇతిహాసాలు, నాలుగు యుగాలలో ఉన్న మహర్షుల చరిత్రలు, మహారాజ వంశాల ఇతివృత్తాలు, చతుర్వర్ణాశ్రమ ధర్మాలు, చతుర్ముఖుడైన బ్రహ్మ మొదలైన దేవతలు, మునీశ్వరులు అర్చించే శ్రీకృష్ణ భగవానుని మాహాత్మ్యమును విమల విజ్ఞానమయమైన తన వాఙ్మయ దర్పణములో జాజ్వల్యమానంగా ప్రతిఫలించేట్టుగా వేదవ్యాస మహర్షి మహాభారతాన్ని లోకంలో వెలయింపజేశాడు.

వ్యాసుడు తాను రచించిన దానిని గ్రంథస్థం చేసి లోకంలో చదివించడం ఎలాగ, ఈ కథను వ్రాసేవాడెవడూ అని చింతిస్తూ ఉండగా, బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై "మహర్షీ! ఈ కథ వ్రాయడానికి విఘ్నేశ్వరుని ధ్యానించు. నీ మహాభారత కథా కావ్యాన్ని లోకంలో తక్కిన కవుల కావ్యాలు ఏవీ మించిపోజాలవు" అని చెప్పి అంతర్ధానమైనాడు.

వ్యాసుడు గణపతిని ధ్యానించగా, ఆయన ప్రత్యక్షమైనాడు. వ్యాసమహర్షి గజాననునికి నమస్కరించి "లంబోదరా! మహాభారతం అనే మహాకావ్యాన్ని నేను మనసులో ఊహించుకున్నాను. అది నేను చెబుతూ ఉండగా, నీవు లేఖినితో పత్రాలపై వ్రాయాలని వేడుకుంటున్నాను" అన్నాడు. అందుకు విఘ్నేశ్వరుడు 'మహర్షీ! నేను వ్రాస్తూ ఉన్నప్పుడు నా లేఖిని ఒక్క క్షణమైనా ఆగడానికి వీలులేదు. అలా నీవు అశ్రుధారగా చెప్పగలిగితే వ్రాస్తాను' అని బదులు పలికాడు. వ్యాసమహర్షి 'గజాననా! నేను కావ్యం ఆశువుగా చెబుతూ ఉండగా, నీవు కావ్యార్థాన్ని చక్కగా తెలుసుకుని మరీ వ్రాస్తూ ఉండాలి' అని చెప్పగా, విఘ్నేశ్వరుడు అందుకు అంగీకరించాడు.

ఆ విధంగా వ్యాసుడు చెబుతూ ఉంటే, వినాయకుడు వ్రాయడం వలన మహాభారత గాథ లక్ష శ్లోక పరిమితమై పూర్తిగా గ్రంథస్థమై అలరారింది.

వ్యాసుడు దేవలోకంలో మహాభారతం వినిపించవలసిందిగా నారద మహామునికి అనుజ్ఞ ఇచ్చాడు. పితృలోకంలో మహాభారతం వక్కాణించడం కోసం దేవలుణ్ణి ప్రోత్సహించాడు. గరుడ గంధర్వ యక్ష రాక్షస లోకాలకు వెళ్ళి భారతం వ్యాఖ్యానించ వలసిందిగా శుకమహామునికి ఆనతి ఇచ్చాడు. నాగలోకానికి సుమంతుణ్ణి పంపించాడు. మానవలోకంలో జనమేజయునికి మహాభారతం సమగ్రంగా వివరించవలసిందని వైశంపాయనుని ఆజ్ఞాపించాడు.

మహాభారత గ్రంథరాజములో ఎనిమిదివేల ఎనిమిది వందల శ్లోకాల భావం వేదవ్యాసునికి, ఆయన కుమారుడైన శుకమహర్షికి తప్ప అన్యులెవరికీ తెలియవనీ,

సంజయుడికి తెలుసో, తెలియదో సందేహమని వ్యాసుడే స్వయంగా చెప్పాడు. (వినాయకుడు నీవు ఆగకుండా చెబితే వ్రాస్తాను. నువ్వు ఎప్పుడు ఆగితే అప్పుడు నేను లేచి వెళ్ళిపోతానని షరతు విధించగా, వ్యాసుడు కూడా నేను చెప్పిన ప్రతి శ్లోకం నీవు అర్థం చేసుకుంటూ రాయాలి అని షరతు పెట్టాడు. శ్లోకం వెంట శ్లోకం ఈయన చెప్పడం, ఆయన రాయడం మొదలైంది. మధ్య మధ్యలో వ్యాసుడు తల బద్దలు కొట్టుకుంటే గాని అర్థంకాని శ్లోకం ఒకటి అనేవాడు. వినాయకుడు దానిని పట్టుకొని ఆలోచిస్తూ కూర్చునేవాడు. ఈ లోపున వ్యాసుడు ముందు శ్లోకాలు అల్లుకుని సిద్ధంగా ఉండేవాడు. అలాంటి శ్లోకాలు భారతం మొత్తం మీద ఎనిమిదివేల ఎనిమిదివందలు ఉన్నాయి. వీటిని వ్యాసఘట్టాలు అంటారు.)

పుణ్యకర్ముల చరిత్రతో లక్ష శ్లోకాలతో విరాజిల్లుతున్న ఈ ఉద్గ్రంథములో ఆఖ్యానాలూ, ఉపాఖ్యానాలూ కాక, కేవలం భారతకథ మాత్రం ఇరవైనాలుగు వేల శ్లోకాలు. నిజానికి ఇది అపరిమిత శ్లోకాలలో రచించబడిందని చెబుతారు. వ్యాసుడు మొట్టమొదట ఈ కథను శుకుడికి బోధించాడు. నారదుడు దేవలోకంలో ముప్పది లక్షల శ్లోకాలు గల గ్రంథాన్ని ప్రచురపరిచాడు. దేవలుడు పితృలోకంలో పదిహేనులక్షల శ్లోకాలు గల గ్రంథాన్ని వినిపించాడు. గరుడ గంధర్వ యక్ష రాక్షస లోకాలలో వ్యాప్తమైన భారతేతిహాసమును పద్నాలుగు లక్షల శ్లోకాలు గల దానిని శుకమహర్షి వెలువరించాడు. భూలోకంలో లక్ష శ్లోకాలు గల భారత కథను మాత్రమే వైశంపాయనుడు వినిపించాడు. ఈ విధంగా ఈ మహాగ్రంథరాజం నాలుగు విధాలుగా, అరువది లక్షల శ్లోకాలతో కృష్ణ ద్వైపాయనముని రచించాడు.

పౌష్యము, పౌలోమము, ఆస్తీకము, ఆదివంశావతారము, సంభవము, జయగృహదాహము, హైడింబము, బక వధ, చైత్ర రథము, ద్రౌపదీ స్వయంవరము, వైవాహికము, విదురాగమనము, రాజ్యార్థలాభము, అర్జున తీర్థయాత్ర, సుభద్రా కళ్యాణము మొదలైన నూరు ఉపపర్వాలతో భారతము సమగ్రమై విలసిల్లుతుంది.

అంతేకాకుండా మహాభారతములో ఆది, సభా, అరణ్య, విరాట, ఉద్యోగ, భీష్మ, ద్రోణ, కర్ణ, శల్య, సౌప్తిక, స్త్రీ, శాంతి, అనుశాసనిక, అశ్వమేథ, ఆశ్రమవాస, మౌసలు, మహాప్రస్థాన, స్వర్గారోహణమనే అష్టాదశ పర్వాలున్నాయి.

మహాసముద్రముతో పోల్చదగిన మహాభారతములో లేని ధర్మ సూక్ష్మమంటూ లేదు. ధర్మతత్త్వజ్ఞులు దీనిని ధర్మశాస్త్రమని అన్నారు. ఆధ్యాత్మిక తత్త్వవిధులు దీనిని వేదాంతమని పేర్కొన్నారు. నీతివేత్తలు నీతిశాస్త్రమనీ, కవులు మహాకావ్యమనీ,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1909**

* * *

**Read other books by Muvvala Subbaramaiah @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Muvvala+Subbaramaiah&id=695**